జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, ఏప్రిల్ 14, 2026 పేజీలు:8

## క్షేమంగా గమ్యాన్ని చేరుకొని..
# ప్రాణాలు కాపాడుకోండి

- తర్మికల్ గ్రామంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమానికి శ్రీకారం
- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13
(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తద్వారా తమ గమ్యాన్ని సురక్షితంగా చేరుకొని ప్రాణాలు కాపాడుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక

5




## రహదారి భద్రత పాటిస్తేనే
# సురక్షిత ప్రయాణం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




## ప్రజల సమస్యల పరిష్కారానికి
# ప్రజావాణి

### జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు



## "అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రత
# పోస్టర్ ఆవిష్కరణ

- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం : కలెక్టర్



# రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

గద్వాల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నేపథ్యంలో సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన"అరైవ్ అలైవ్" వారోత్సవాల్లో భాగంగా గద్వాల అనంత ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా రహదారి భద్రతపై వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.వాహనదారులు కుటుంబ బాధ్యతను గుర్తుంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మద్యపానం చేసి వాహనాలు నడపకూడదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. యువత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతే వాహనాలు నడపాలని,హెల్మెట్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాల సమయంలో క్షతగాత్రులను'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి తరలించే వారికి ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని తెలిపారు.అలాగే ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స కోసం రూ.1.5 లక్షల వరకు సహాయం చేసే పథకాన్ని త్వరలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.జిల్లాలో సంవత్సరానికి సుమారు 400కు పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రజలు జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,రహదారి ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రహదారుల పరిస్థితి మెరుగుపడితేనే ప్రమాదాలు తగ్గుతాయని,సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరచి,మారుమూల ప్రాంతాలకు కూడా బస్సులు నడపాలని కోరారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ"అరైవ్ అలైవ్" వారోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాహనదారులు,పాదచారులు జాగ్రత్తలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు,వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్లు ధరించాలని సూచించారు.అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,డీఎస్పీ మొగిలయ్య,ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

3,03

### క్షేమంగా గమ్యాన్ని చేరుకొని..

# ప్రాణాలు కాపాడుకోండి

కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ – అలైవ్ లో భాగం గా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కల్వకుర్తి మండలం తర్మికల్ గ్రామపంచాయతీలో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు గ్రామ భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. నేటి నుండి ఈ నెల 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలునిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల భద్రత, సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో సర్పంచులు, యువత, అధికారులు కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకుగురిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజలసహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్యం, విద్యతో పాటు ప్రజల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా గుడుంబా, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించే గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడగల ప్రథమ చికిత్స, ముఖ్యంగా సిపిఆర్ (జూ=) నిర్వహణపై ప్రజలకు శిక్షణ ఇచ్చారు. కలెక్టర్ గ్రామంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాలను పరిశీలించి, వాహనదారులకు స్పష్టంగా రహదారి కనిపించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... జిల్లా పోలీస్ శాఖ నుండి ప్రమాదాల నివారణపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలతో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో చిన్న బాలు, గ్రామ సర్పంచి వరలక్ష్మి, కల్వకుర్తి

### ప్రజల సమస్యల పరిష్కారానికి

# ప్రజావాణి

గద్వాల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):జిల్లాలో ప్రజల సమస్యలను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ఒక విశ్వాస వేదికగా మారుతోంది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు స్వయంగా పాల్గొని,జిల్లా నలుమూలల నుండి వచ్చిన 10 మంది ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వినడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదును ఎంతో శ్రద్ధగా పరిశీలిస్తూ,బాధితుల సమస్యలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల అభ్యర్థనలను వెంటనే పరిగణనలోకి తీసుకుని,సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలతో ఫోన్‌లో మాట్లాడి,ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు."ప్రజల నమ్మకం పోలీస్ శాఖపై నిలబడాలి"అన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్న ఎస్పీ,ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని,ఎటువంటి ఆలస్యం లేకుండా పరిష్కారం దిశగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ,స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయం లేకుండా,ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.సోమవారం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల వివరాలు:భూ వివాదాలు-03,వ్యక్తిగత గొడవలు-03,భర్త హరాస్మెంట్-01,ఇతర సమస్యలు-03,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేసి,వాటి పురోగతిని జిల్లా కార్యాలయం నుంచి నిరంతరం మానిటర్ చేస్తున్నామని తెలిపారు.ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు.ప్రజావాణి కార్యక్రమంలో స్పందనతో కూడిన చర్యలు తీసుకోవడం పట్ల ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ,జిల్లా పోలీస్ వ్యవస్థపై విశ్వాసం వ్యక్తం చేశారు.



## నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం....

**ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యలకు సవాలు విసిరినమంత్రి శ్రీహరి.**

ఆత్మకూరు ఏప్రిల్ 13 నియోజకవర్గంలోని. ఆత్మకూరు మండలంలో. జూరాల ప్రాజెక్టు వద్ద. నిర్మిస్తున్న వంతెన పనులకు అడ్డుపడుతున్నది ఎవరో. నియోజకవర్గ పరిధిలోని . అన్ని గ్రామాల ప్రజలకు తెలుసునని . మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఇటీవల అమరచింతలో ఎంపీడీకే అరుణ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో . జరిగిన పలు కార్యక్రమాలకు హాజరైన ఆయన . రాష్ట్ర నేత కళ్ళు గిత్త కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గత ప్రభుత్వాల కంటే మక్తల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై వేదిక ఏర్పాటు చేయండి. తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని. ఎంపీ డీకే అరుణకు సవాల్ విసిరారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తూ . ఈ ప్రాంత ప్రజలను అయోమయాల గురి చేస్తున్నారని . ఇది మంచి పరిణామం కాదన్నారు . అభివృద్ధికి సహకరించే విధంగా ఉండాలని. అభివృద్ధికి అడ్డంకి కాకూడదని ఆయన హితువు పలికారు . కృష్ణా భీమ నదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జూరాల ప్రాజెక్టులో నీరు ఇంకిపోవడంతో త్రాగునీటి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని. ఈ ప్రాంత ప్రజల రైతుల ప్రయోజనాల కోసం. కర్ణాటక ముఖ్యమంత్రి మంత్రులను కలవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో నీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే . కృష్ణా నదిపై భీమా నదులపై బ్రిడ్జి కం మ్యారేజ్ లు నిర్మించి . ఈ ప్రాంత ప్రజలకు నీటి ఇబ్బందులు తొలగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో . మున్సిపల్ చైర్పర్సన్ జింక సువర్ణ వైస్ చైర్పర్సన్ రాధా అరుణ్ కౌన్సిలర్లు మండల పార్టీ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ నాయకులు జన్నంపల్లి శ్రీనివాస్ రెడ్డి జగన్ రెడ్డి జింక రవికుమార్ శ్యామ్ ప్రకాష్ కమలాకర్ గౌడ్ రవికాంత్ లక్ష్మీకాంత్ రెడ్డి బుచ్చిరెడ్డి సత్య రెడ్డి వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.........



# మల్లేశ్వరం హైలాండ్ దగ్గర హెలిక్యాప్టర్ ల్యాండింగ్

## మల్లేశ్వరం గ్రామానికి భారీ పరిశ్రమలు గ్రామ ప్రజలకు యువతి యువతకు ఉపాధి వ్యాపారాలు బిజినెస్ లు పర్యాటకులతో జోరుగా గ్రామానికి ఉపాధి

## గ్రామ సామాజిక యువకుడు సోమ భాస్కర్ గౌడ్





**కొల్లాపూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం గ్రామ నివాసి సామాజిక నాయకుడు సోమ భాస్కర్ గౌడ్ నివాసంలో కొల్లాపూర్ ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో ముఖాముఖి. పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం గ్రామ హైలాండ్ పెద్ద గుట్ట దగ్గర హెలికాప్టర్ ల్యాండింగ్ అయితే మల్లేశ్వరం రూపురేఖలు మారిపోతాయని గ్రామ ప్రజలు యువతి యువకుల ఆలోచనలు, ఒకప్పుడు మల్లేశ్వరం గ్రామంలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న గ్రామం మాది. ఇప్పుడు మళ్లీ ఐకాన్ కేబుల్ బ్రిడ్జి హైవే రహదారులు రావడం వలన మల్లేశ్వరం గ్రామ అభివృద్ధి చెందుతుందని ఆశాభావనాలు వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు, హైలాండ్ దగ్గర క్యాటేజీ పనులు జరుగుతున్న సందర్భంగా మళ్లీ ఇక్కడ గాలి మోటర్ దిగే స్థలాన్ని మల్లేశ్వరం గ్రామంలో ఉంటే బాగుంటుందని గ్రామ ప్రజల అభిప్రాయం. మల్లేశ్వరం గ్రామంలో యువతీ యువకులకు ఉపాధి అదేవిధంగా పరిశ్రమలలో ప్రజలకు ఉపాధి వ్యాపారాలు టూరిస్టుల దగ్గర జోరుగా ఉపాధి ఉంటుంది అని గ్రామ సామాజిక యువకుడు సోమ భాస్కర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు, మల్లేశ్వరం గ్రామానికి పూర్వ వైభోగం రావాలి అంటే మళ్లీ గాలి మోటారు ఇక్కడ దిగితేనే మల్లేశ్వరం అభివృద్ధి చెందుతుందని ప్రజల అభిప్రాయం. మా గ్రామాన్ని టూరిజం గా ప్రకటించారు కాబట్టి ప్రభుత్వము మళ్లీ హెలికాప్టర్లు ఇక్కడనే దిగి స్థలాన్ని హైలాండ్ దగ్గర ఉన్న స్థలంలో ఉంటే బాగుంటుందని యువత ప్రభుత్వానికి వారి ఆవేదనలు ఆలోచనలు కోరారు. మల్లేశ్వరం చుట్టుముట్టు దట్టమైన అడవులు మధ్యలో హైలాండ్, సముద్రము చుట్టుముట్టు పక్కల ప్రకృతి అందాలు ఎంతో అద్భుతంగా ఉంటాయని గ్రామ యువకులు వివరించారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం పర్యటక సాంస్కృతిక పురావత్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మా గ్రామాన్ని సందర్శించారు, అదేవిధంగా మా గ్రామంలో హెల్ప్ ప్యాడ్ స్థలాన్ని కూడా ప్రారంభించి మా గ్రామాన్ని అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరడమైనది. రాబోయే రోజుల్లో మల్లేశ్వరం ప్రపంచ స్థాయిలోనే చరిత్రగా నిలిచిపోయే అవకాశాలు ఎక్కువగా మల్లేశ్వరంలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని గ్రామ ప్రజలు కోరారు. రాజకీయాలు పక్కన పెట్టండి అభివృద్ధిని చూడండి ఎందుకంటే ప్రపంచంలో నెంబర్ వన్ గా ఐకాన్ కేబుల్ బ్రిడ్జి మన దగ్గర ఉన్నందుకు గర్వపడాలి. ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి జూపల్లి మళ్లీ రాబోయే ప్రభుత్వంలో మన జిల్లాకు మన ప్రాంతానికి ఇలాంటి మంత్రి పదవి వస్తుందో రాదో మనకు తెలియదు. వచ్చినా అవకాశము స్థానిక ప్రజలు వినియోగించుకోవాలి ఎందుకంటే గత పరిపాలనలో ఉన్న మంత్రులు సొంత నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకున్నారు. ఇప్పుడు మళ్లీ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నియోజకవర్గం అభివృద్ధి. అలాంటప్పుడు మన కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి ఎందుకు చేసుకోకూడదు అని గ్రామ సామాజిక యువకుడు సోమ భాస్కర్ గౌడ్ మాట్లాడారు. నేను రాజకీయపరంగా ఎవరిని కించపరిచే విధంగా మాట్లాడుట లేదు ఎందుకంటే ఏ ప్రభుత్వంలో అయినా కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధి జరగాలని ముందు నేనే కోరుకుంటాను,



**బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీనేతలు. మాట్లాడుతూ.**

సోమశిల శ్రీశైలం హెలికాప్టర్ ప్రయాణానికి హైకోర్టు కు ఆశ్రమించిన బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీ నేతలు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని పవిత్ర పుణ్యక్షేత్రం సోమశిల నుంచి వయా శ్రీశైలం హైదరాబాద్ వరకు తెలంగాణ పర్యాటకశాఖ ఈనెల 9 నుంచి ప్రారంభం చేయబోయే హెలి టూరిజం పర్యటన సంఘటన విషయాన్ని రైతులు హైకోర్టుకు ఆశ్రమించారు. సోమశిల లోని ద్వాదశ జ్యోతిర్లింగాల తో కొలువైన శ్రీ లలితాంబికా సోమేశ్వర క్షేత్రం తో పాటు శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవారి దర్శనం దర్శనం అక్కడి అందాలు చూడదగ్గ ప్రదేశాలను పర్యాటకులకు టూరిజం శాఖ హెలికాప్టర్ ద్వారా వీక్షించే అవకాశం కల్పిస్తున్న సందర్భంలో సోమశిల దగ్గర హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టం జరుగుతుందని ఈ విషయం పైన బిజెపి బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మీకు సోమశిల లో అభివృద్ధి విషయంలో బిజెపి. టిఆర్ఎస్. రెండు పార్టీల నాయకులు రైతులకు నష్టం జరుగుతుంది వివరిస్తున్నారు, ఆ ఘర్షణ సంఘటన విషయాలు హైకోర్టు లో ఉన్నాయి. ఒకే ప్రభుత్వము ఇంకో టూరిజం గ్రామాన్ని ఎంచుకోవడానికి అవకాశం లేదా, ఒకవేళ అలాంటి ఆలోచన ప్రభుత్వానికి ఉంటే ఇక్కడ మల్లేశ్వరం పెద్దగుట్ట హైలాండ్ పైన గాలి మోటార్ దిగే స్థలాన్ని ప్రభుత్వం పరిశీలించి ఇక్కడనే హెలికాప్టర్ దిగే స్థలం ప్రభుత్వము పరిగణంలోకి తీసుకొని పరిశీలించి ఓకే అయితే భూమి పూజ చేయాలని గ్రామ ప్రజలకు కోరడమైనది,

కొల్లాపూర్ బిజెపి నాయకుడు ఏ సుధాకర్ రావు తో పాటు ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ముందస్తు రైతుల అనుమతి లేకుండా ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా అన్యాయంగా అక్రమంగా అధికార పార్టీ నాయకులు మంత్రి అధికారులను అడ్డం పెట్టుకొని బలవంతంగా రైతుల భూములను హెలికాప్టర్ కోసం నిర్మాణం చేపల విషయం పైన పోరాటాలు. రైతులకు న్యాయం చేయాలని పోరాటం చేసినప్పటికీ సంబంధిత అధికారులు న్యాయం చేయకపోవడం మూలంగా చివరకు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం వల్ల హైకోర్టు రైతుల అనుకూలంగా స్టే విధిస్తూ ఆదేశాలను జారీ చేసింది. దీంతో టూరిజం హెలికాప్టర్ ప్రయాణానికి తూట్లు పడ్డాయి.



మంత్రి మాట్లాడుతూ......

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించే వనరులు ఉన్నప్పటికీ నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఆర్థికంగా వెనుక పడుతున్న ఈ ప్రాంతంలో మామిడి పరిశ్రమతో పాటు కాగితపు పరిశ్రమ,చేపల పరిశ్రమ, తదితర ఉపాధి కల్పించే పరిశ్రమలను తీసుకువచ్చి పేద ప్రజలను ధనవంతులను శ్రీమంతును ఇక్కడ స్థానికంగా ఉన్న ప్రజల కోసమే గాలి మోటర్ ప్రయాణం, కొల్లాపూర్ అభివృద్ధి కోసం మంత్రి మాట్లాడారు. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం పట్ల ఈ నియోజకవర్గంలోని ప్రజలు అట్లా ఆనందం చూడాలని లక్ష్యంగా భావించిన మంత్రి.

టూరిజం శాఖ ఈ నిర్ణయం తీసుకోవడం దానికి స్థానిక ప్రజలు అభిప్రాయాలతోనే ఆ తర్వాతనే హెలికాప్టర్ దిగే స్థలాన్ని పరిశీలించి ప్రారంభించామని మంత్రి వివరించారు. సోమశిల లో హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం నిర్మాణం చేస్తున్న భూములు రైతులకు ప్రభుత్వం అసల్మెంట్ ల్యాండ్ ప్రభుత్వంగా ప్రకటించిన వ్యవసాయ భూముల జీవనోపాధి కల్పించే స్థిరాస్తులు కోల్పోయే ప్రమాదం ఉన్న ఆలోచన నేపథ్యంలో గ్రామ రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతనే గాలి మోటార్స్ స్థలాన్ని చూసామని మంత్రి, బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు అభివృద్ధిని జీర్ణించుకోలేక హైకోర్టు ఆపిల్ చేసిన బిజెపి నేతలు. కొల్లాపూర్ ప్రాంతంలో శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ యువతీ యువకుల తరాలు మారే విధముగా అభివృద్ధి ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాల ప్రజల బతుకులో మారాలని ఆలోచనతో అభివృద్ధి చేస్తున్నా మంత్రి జూపల్లి. రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బహుజనులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే విధంగా పాలక ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి జూపల్లి వివరించారు.

# ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తి



**గద్వాల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని శారద విద్యా మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తో స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సూపర్టిండెంట్ భాస్కర్, డిపార్ట్మెంట్ అధికారి విష్ణు, తదితరులున్నారు.



## ఆత్మల ఆసరా పింఛన్ స్వాహా చేసిన పోస్ట్ మాస్టర్ సస్పెండ్ చేసిన అధికారులు

### ఆలస్యంగా వెలుగులోకి

**కొల్లాపూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లి గ్రామంలో పెన్షన్లు పంచే గ్రామ పోస్టుమాస్టర్ నజీర్ ఏకంగా చనిపోయిన వారి ఆసరా పింఛన్ స్వాహా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది సుమారుగా ఒక లక్ష ఇరవై వేల డబ్బులు విత్ డ్రాలు చేసి స్వాహా చేసినట్టుగా పలువురు గ్రామస్తులు చర్చ కొనసాగిస్తున్నారు

గత మూడు నాలుగు రోజుల కిందట వనపర్తి సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ వారికి విషయం తెలియడంతో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి విచారణ జరిపి నజీర్ ను సస్పెండ్ చేసినట్లుగా విషయం తెలియ వచ్చింది

గతంలో కూడా ఇతనిపై గ్రామస్తులు తన ప్రవర్తన పై ఫిర్యాదులు కూడా చేశారు కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో నేడు చనిపోయిన వారి పింఛన్లే తీసుకుంటూ సస్పెండ్ కావడం జరిగింది.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**-99.80 శాతం హాజరు నమోదు**

**-మేలో ఫలితాలు విడుదల**

**-జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**

విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే 10వ,తరగతి పరీక్షలు సోమవారంతో జిల్లా వ్యాప్తంగా ముగిశాయని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు.పరీక్షల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని ఆయన వెల్లడించారు.జిల్లాలో మొత్తం 10,658 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు చేసుకోగా, అందులో 10,637 మంది హాజరయ్యారని 21 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారని, దీంతో 99.80 శాతం హాజరు నమోదైందన్నారు. ఈ శాతం హాజరు జిల్లా విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం,ఉపాధ్యాయుల కృషిని ప్రతిబింబిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించడం జరిగిందని,పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు.విద్యార్థుల భద్రత,ప్రశాంత వాతావరణం కోసం పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు.మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు కొనసాగిన ఈ పరీక్షలు సజావుగా పూర్తయ్యాయని చివరి రోజైన సోమవారం నిర్వహించిన సోషల్ పరీక్షతో పదో తరగతి పరీక్షలు ముగిశాయని,పరీక్షలు పూర్తికాగానే విద్యార్థులు ఆనందంతో కేరింతలు





కొడుతూతమ సంతోషాన్ని వ్యక్తం చేశారని కొంతమంది విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి ఫోటోలు దిగుతూ ఈ క్షణాలను గుర్తుండిపోయేలా చేసుకున్నారని అన్నారు.పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యమైన సిబ్బందికి డీఈఓ కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సహకరించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు కూడా డి ఈ ఓ అభినందనలు తెలిపారు.పరీక్షల ఫలితాలను మే నెలలో విడుదల కానున్నట్లు వెల్లడించిన డిఈఓ ఫలితాల విడుదల అనంతరం ఉన్నత విద్యలో అడుగు పెట్టేందుకు విద్యార్థులు సన్నద్ధంగా ఉండాలని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర అధికారులు తనిఖీ చేసినట్లు డీఈవో తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినవి

**మండల విద్యాధికారి**



**కొల్లాపూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి**

పదవ తరగతి పరీక్షలు కొల్లాపూర్ మరియు పెంట్లవెల్లి మండలాల్లో ప్రశాంతమైన వాతావరణంలో, ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి పేపరకు మండల ఎంఈఓ పర్యవేక్షణలో ప్రతిరోజు స్క్వాడ్ ల పరంపరలో పదవితరగతి పరీక్షలు అబ్సెంటీస్ ఎవరు లేకుండా సాఫీగా జరిగినాయి.

కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాల వివరాలు 1, ఆర్. ఐ.డి. ప్రభుత్వ పాఠశాలలో 158 / 158 విద్యార్థులు , జిల్లా పరిషత్ హై స్కూల్ గాంధీ మెమోరియల్ లో 220 / 220 విద్యార్థులు, జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ లో 211 / 211 విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ లొ 120 / 120 విద్యార్థులు పరీక్షలు రాసియున్నారు.

అలాగే పెంట్లవెల్లి మండలంలో జరిగిన పదవ తరగతి పరీక్ష రెండు సెంటర్లలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పాఠశాల పెంట్లవెల్లి లో 120/120 హాజరయ్యారు. జెట్ ప్రోల్ సెంటర్లో 78/78 హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులందరూ కూడా పరీక్షలను సక్రమంగా రాశారు అని రెండు మండలాలకు విద్యాధికారిగా వ్యవహరించగా సంతోషంగా ఉంది అని ఎంఈఓ. వివరించారు.

## నేడు పెద్దాపూర్ గ్రామ మంచాయతిలో అంబేద్కర్ జయంతి

**నాగర్ కర్నూల్ : 13 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**

డాక్టర్.బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు గ్రామ సర్పంచ్ మేకల మణెమ్మ,ఉప సర్పంచ్ బాబు రెడ్డి మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు,మహిళలు,వివిధ సంఘాల నాయకులు,

యువకులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.

## ఇంటర్‌లో మెరిసిన కేజీబీవీ విద్యార్థినులు

**– కేజీబీవీ విద్యార్థినులకు కలెక్టర్ అభినందనలు**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):**

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ)లో చదివి ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్యార్థినులను కలిసి చాక్లెట్లు అందజేసి వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కష్టపడి చదివి భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థినులు సాధించిన విజయాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోలీస్ ప్రజావాణికి రెండు వినతులు

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**

పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 02 ఫిర్యాదులనుఅడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు స్వీకరించారు.

సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు.ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 02 అర్జీలలో భార్య భర్తల అర్జీ 01,తగు న్యాయం సంబంధించిన 01 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య తెలియపరిచి పరిష్కారానికి సూచనలు చేసారు.అనంతరం అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా,పైరవీ లేకుండా స్వచ్ఛందంగాసేవల్ని వినియోగించుకుంటూ,తమ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి



భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రామ్ చరణ్ మెరుపు ప్రతిభ

**-పట్టుదలతో రాణించిన పేద విద్యార్థి**

**-తల్లితండ్రులు,గురువుల ప్రోత్సాహం తోనే సాధించాను**

**-రామ్ చరణ్**

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రానికి చెందిన కె.రామ్ చరణ్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. మొత్తం 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి విశేష ఫలితాన్ని నమోదు చేశాడు.సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన రామ్ చరణ్ కృషి,పట్టుదలతో ఈ విజయాన్ని అందుకున్నాడు.తల్లిదండ్రులు నరేందర్ సుప్రజల ప్రోత్సాహం, గురువుల ద్వారా ప్రోస్తాహం అతనికి బలంగా నిలిచిందని,చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి చూపిన రామ్ చరణ్ క్రమశిక్షణతో చదివి ఘనత సాధించాడు.రామ్ చరణ్ విజయం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అదిరోహించాలని గ్రామస్తులు బంధుమిత్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఓబీసీల లెక్క తేల్చాలి : వి. హనుమంతరావు

## - ఈనెల 16న "చలో ఢిల్లీ" పిలుపు

## -కాంగ్రెస్ నాయకుల ఆహ్వానం




**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో)**
కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనాభా గణనలో ఓబీసీల సంఖ్యను ప్రత్యేకంగా లెక్క తేల్చాలని పీసీసీ మాజీ అధ్యక్షులు వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశవ్యాప్తంగా ఓబీసీల ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై విస్తృత చర్చకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దోహదపడిందని తెలిపారు. "ఎవరు ఎంత ఉన్నారో వారికి అంతస్థాయిలో వాటా ఉండాలి" అనే ఆలోచనను ఆయన ముందుకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే దిశగా ఎన్నికల ముందు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన చేపట్టి, రాష్ట్రంలో బీసీలు సుమారు 56 శాతం ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. వారికి రాజకీయ అవకాశాలు కల్పించేందుకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో బీసీలు ప్రాతినిధ్యం పొందారని వివరించారు.
ఇప్పుడు జాతీయ స్థాయిలో జరిగే జనాభా గణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేసి వారి లెక్క తేల్చాలని, లేదంటే ఈ వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. ఓబీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. దేశానికి ఓబీసీ వర్గానికి చెందిన ప్రధానమంత్రి ఉన్నప్పటికీ, ఆ వర్గానికి తగిన న్యాయం జరగలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఓబీసీల హక్కుల కోసం ఈనెల 16న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డా. కేతూరి వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, లక్ష్మణ్, సీజే బెనహర్, రాములు యాదవ్, పరమేష్, ఉషారాణి, తిరుపతయ్య, గోనెల శ్రీనివాసులు, గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో వుమన్ డెవలప్మెంట్ సెంటర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయనైనది. బి.ఆర్.అంబేద్కర్ అమూల్యమైన సూక్తులతో మహనీయుడిని స్మరించుకుందాం అంటూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సదస్సును ప్రారంభించారు .యావత్ భారతావనికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటు అంబేద్కర్ చెప్పిన విలువైన సూక్తులనూ తెలియపరిచారు. భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో వారిలో ఒక ప్రసిద్ధ పేరు భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒకరని , ఈ గొప్ప భారతీయ దేశభక్తుని పేరు చరిత్ర పుటలలో మరియు ప్రతి భారతీయుని హృదయంలో ఎల్లప్పుడూ సజీవంగా ఉంటుందని తెలిపారు .ఈయన 14.04.1891వ సంవత్సరంలో జన్మించారు, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగ పని చేసి లిఖిత రాజ్యాంగ రూప కర్తగా, రాజకీయవేత్త, న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త మరియు సంఘ సంస్కర్త. ఇంకా, దళిత బౌద్ధ ఉద్యమానికి చోదక శక్తి అంబేద్కర్ అని . అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అతని ఆశయాలను మనమందరం పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఇట్టి సదస్సులో హాజరైన ప్రజలకు బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వరకట్న వేదింపులు, పోక్సో చట్టాలు, ఫండమెంటల్ రైట్స్, ప్రాథమిక హక్కులు, లోక్ అదాలత్ లో ఉచిత న్యాయం, ఉచిత అడ్వకేట్ పొందడం, పబ్లిక్ రిలేవెంట్ ఇంటిమేషన్ రైట్స్ మరియు సమానత్వము హక్కు, చట్టాల గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో హాజమ్మ పారా లీగల్ వాలంటీర్స్ మరియు వుమన్ డెవలప్మెంట్ సెంటర్ టీచర్ మహాదేవి , వార్డు కౌన్సిలర్ సత్యరగుపాల్ రెడ్డి, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నరసింహ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

మహమ్మదాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ మండలంలో గత నెల మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు నేటితో ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. బాలుర ఉన్నత పాఠశాలలో 170 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 152 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. అన్ని కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడంతో ఎలాంటి అపశ్రుతులు చోటుచేసుకోలేదని అధికారులు పేర్కొన్నారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది. కొంతకాలంగా పరీక్షల ఒత్తిడిలో ఉన్న విద్యార్థులు ఊపిరిపీల్చుకున్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## -అదనపు ఎస్పీ.ఎన్.వెంకటేశ్వర్లు






**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తర్నికల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి పాల్గొనిఅవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో సగటున ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరోడ్డు ప్రమాదం జరుగుతుందని,వీరిలో ఎక్కువ శాతం యువత మృతి చెందుతున్నారని, ప్రతి ఒక్కరు బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వాహనం నడిపే వాహన దారుడు తప్పక హెల్మెట్ ధరించాలని,ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి,రాంగ్ రూట్లో,అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపకూడదని,వాహనం నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి తీరనిబాధ మిగులుతుందని,రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపితే కొంతవరకైన ప్రమాదాలను నివారించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సబ్ డివిజన్ డిఎస్పి వెంకట్ రెడ్డి,కల్వకుర్తి సిఐ నాగార్జున,ఎస్ఐ మాధవరెడ్డి,తర్నికల్ సర్పంచ్,ఉప సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 48 ఫిర్యాదులు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి)
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 48ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ.రామచందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
## గ్రామం బాగుంటే దేశం బాగుంటుంది






నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)

గ్రామ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కంకణ బంధువులు కావాలని మరియు వాహనదారులు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ దామరగిద్ద/గుండుమల్ గ్రామసభలలో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో, కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా “అరైవ్ అలైవ్ ” కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు దామరగిద్ద టౌన్/ గుండుమల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం “అరైవ్ అలైవ్ ” కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం , డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం , ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి , తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని తెలియజేసారు. ఇతర మరణాల కంటే రోడ్డు ప్రమాద మరణాలు ఎక్కువగా అవుతున్నాయని

రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నాయని వీటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు డిఫెన్స్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని ఇట్టి కృషి అనేది ప్రతి గ్రామము నుండి మొదలవ్వాలని గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుందని తెలియజేశారు.

అనంతరం ట్రాఫిక్ నిబంధనలు తెలియజేసేటటువంటి పాంప్లెంట్లు మరియు పోస్టర్లను విడుదల చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు మరియు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివశంకర్, సైదులు, ఆర్టిఓ మెగా గాంధీ, ఎం.ఆర్.ఓ తిరుపతయ్య, ఎం పి ఓ ఉదయ్, గ్రామ సర్పంచ్ కంకిరెడ్డి, ఉప సర్పంచ్, టిఎస్పిఎస్ చైర్మన్, ఎస్సై లు రాజు, బాలరాజు మరియు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనగణన ఏర్పాట్లపై కఠిన ఆదేశాలు

**రెండు రోజుల్లో ఎన్యూమరేషన్‌, హెచ్ ఎల్ బి పనులు పూర్తి చేయాలి**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ భారతి హోళిక్కేరి హైదరాబాద్ నుండి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లకు జనగణనకు సంబంధించి తీసుకోవలసిన ముందస్తు ఏర్పాట్లపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా ఎన్యూమరేషన్ సూపర్వైజర్ల నియామకం, హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ ఏర్పాటు పనులను రెండు రోజులలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి మండలానికి చెందిన ఛార్జ్ అధికారులు హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌ను వేగంగా రూపొందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జిల్లా ప్రణాళిక అధికారి రవీందర్, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిదర్శనం: రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం



**గండీడ్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):**

వెన్నచేడు గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విశ్వరత్న యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ మంచి ఆలోచనకు గ్రామ యువతను అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు, వార్డు సభ్యుడు మేకల సాయిలు, గ్రామ పెద్దలు శివమల్లప్ప, రాములు గౌడ్, దశరథ్, పులిందర్ రెడ్డి, ఏ. రాములు గౌడ్, దొడ్డే రాములు, శ్రీనివాస్, సాయి, ఆనంద్, అంజి, మచ్చ వెంకటేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**

జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.

వి.సి.హాల్ నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, సిపిఓ కాగా వాహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



# కేజీబీవీ పాఠశాల బాలికలు ఆత్మవిశ్వాసంతో రాణించాలి





**-పాఠశాలకు 80 వేల సామాగ్రిని అందజేసిన ఆర్జెడి సోమిరెడ్డి**

**నాగర్ కర్నూల్ : 13 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**
బాలికలు విద్య,క్రీడలు,సాంకేతికత వంటి అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హైదరాబాద్ ప్రాంతీయ విద్యాసంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి ఆకాంక్షించారు. బాలికల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు ఆరోగ్యం,క్రమశిక్షణ, సృజనాత్మకత ఎంతో అవసరమని సోమిరెడ్డి పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాపరిధిలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సోమవారం సందర్శించిన ఆర్జెడి సోమిరెడ్డి, విద్యార్థినుల అవసరాలను గతంలో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తన సొంత నిధులతో సుమారు రూ.80 వేల విలువైన పలు అవసరమైన పరికరాలను కేజీబీవీ పాఠశాలకు అందజేశారు.అందులో భాగంగా 30 లీటర్ల సామర్థ్యం గల రెండు చల్లని తాగునీటి విద్యుత్ యంత్రాలతో పాటు,విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకోసం బీపీ కొలిచే యంత్రం,థర్మామీటర్, స్టెతస్కోప్,బరువు కొలిచే యంత్రం వంటి వైద్య పరికరాలను సమకూర్చి పాఠశాలలో ప్రత్యేకంగా సిక్ రూమ్‌ను ఏర్పాటు చేసి,విద్యార్థినుల ఆరోగ్య పరీక్షలు సక్రమంగా నిర్వహించేలా పరికరాలను అందుబాటులోకి తెచ్చారు.సోమిరెడ్డి గతంలోవిద్యాలయాన్ని సందర్శించిన సమయంలో పాఠశాలలో ఉన్న సౌకర్యాల లోపాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సోమవారం ఆయన స్వయంగా పరికరాలను అందజేసి ప్రారంభించారు.అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల బాలికలు విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను సాధించే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థినులు సృజనాత్మకత, సమయస్ఫూర్తి,క్రమశిక్షణ వంటి లక్షణాలను పెంపొందించుకుని భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని,చదువుతో పాటు క్రీడలు, యోగా,ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యకలాపాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని శారీరక,మానసిక ఆరోగ్యం బలంగా ఉంటేనే విద్యలో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు.బాలికల విద్యాభివృద్ధితో సమాజంలో సమానత్వం,ఆత్మగౌరవం పెరిగి మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వినియోగించుకోవాలని కోరారు.స్థానిక పాఠశాలల నుండి కేజీబీవీకి 10 కంప్యూటర్ టేబుల్ లను రానున్న రెండు రోజుల్లో సమకూర్చనున్నట్లు తెలిపారు.వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని సుజాత, పాఠశాల సిబ్బంది, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు పై.. బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు..!

**-- అచ్చంపేట ఎస్ ఐ ఎస్ కే సద్దాం హుస్సేన్**

**-- హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్టులు**

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో 163 సర్వేలో కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న కోర్టును ధిక్కరిస్తూ, వెంచర్ చేసిన సంఘటనపై.. ఆర్టికల్ రాసి వాట్సాప్ లో షేర్ చేసిన విలేకరి నారాయణ పై... సోమవారం అచ్చంపేట పట్టణానికి చెందిన కానోజ్ దిలీప్ ప్రసాద్ ఫోన్ ద్వారా నారాయణకు బెదిరింపులకు పాల్పడ్డ ఘటన కలకలం రేపింది. కాగా అచ్చంపేట పట్టణానికి చెందిన విలేకరులు ఆర్టికల్ రాసినందుకు చరవాణిలో నారాయణాపై దురుసుగా మాట్లాడడంతో పాటు నీ అంతు చూస్తా అని భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని పాత్రికేయులు అచ్చంపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై సద్దాం హుస్సేన్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విలేఖరి నారాయణ పై దురుసుగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురిచేసిన... అక్రమ వెంచర్ దారుడు పై బి ఎన్ ఎస్ 352 సెక్షన్ ప్రకారం ప్రకారం కేసు నమోదు చేసి, సంఘటనకు సంబంధించి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. పూర్తి వివరాలను తర్వాత వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు .



# ప్రజావాణిలో వినతులకు ఎస్పీ తక్షణ స్పందన

**- సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలియజేయడానికి ఎస్పీ కార్యాలయానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి దరఖాస్తును స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యమని, ఎవరైనా భయపడకుండా తమ ఫిర్యాదులను తెలియజేయాలని సూచించారు.

జిల్లా పోలీస్ శాఖ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తామని ఎస్పీ తెలిపారు.



## అంబేద్కర్ జయంతి సభను విజయవంతం చేయాలి

**-మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్**



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**
హైదరాబాదులో జరగనున్న బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు సభను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునీద్ర కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం కావాతుకు
సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి నాయకులు జయ శంకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణి ఈనెల 30 వరకు కొనసాగింపు

**- జిల్లాలో 61 శాతం కార్డుదారులు బియ్యం స్వీకరణ**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ జిల్లాలో 506 రేషన్ దుకాణాల ద్వారా మూడు నెలల ఉచిత సన్న బియ్యం పంపిణి ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో మొత్తం 2,78,386 రేషన్ కార్డులకు గాను ఏప్రిల్ 13 సోమవారం వరకు 1,71,328 కార్డుదారులు (61 శాతం) బియ్యం స్వీకరించినట్లు వెల్లడించారు. మిగిలిన కార్డుదారులు కూడా త్వరితగతిన బియ్యం తీసుకునేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

బియ్యం పంపిణి ఈనెల 30 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతుందని, అందువల్ల అర్హులైన కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అన్నాసాగర్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి)**
దామరగిద్ద మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దాదాపు 50 పశువులకు వైద్య బృందం టీకాలు వేసింది. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతాప్, వెటర్నరీ అసిస్టెంట్ గోపాలమిత్ర రవి, లాలప్ప పశువులకు టీకాలు వేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనంతమ్మ కాశప్ప, వార్డు మెంబర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఉచిత టీకా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.



# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన మహబూబ్‌నగర్ విద్యార్థులు

**- ప్రభుత్వ కళాశాలల ఫలితాలు ఆశాజనకం**
**-- ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి : ఎమ్మెల్యే**




**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలు మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యార్థుల ప్రతిభను మరోసారి ప్రతిబింబించాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రకటించిన ఈ ఫలితాలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కృషి, పట్టుదలను స్పష్టంగా చూపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. బైపీసీ విద్యార్థిని హస్మా పర్వీన్ 992/1000 మార్కులు సాధించగా, జునేరా ఇరం 438/440, సన తపస్ 437/440, సానియా బేగం 491/500 మార్కులతో ప్రతిభ కనబర్చారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రధాన కారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యాలు, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత స్థానాలు సాధించడం సాధ్యమని సూచించారు. సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని తెలిపారు. అనంతరం వాగ్దేవి కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపకులు, విద్యార్థులు కూడా ఎమ్మెల్యేను కలిసి తమ విజయాలను తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. వారి కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించి జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కౌసర్ జహాన్, వాగ్దేవి కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో చలివేంద్రం, అంబలి కేంద్రం ప్రారంభం

**- వేసవిలో ప్రజలకు ఉపశమనం కల్పించే చర్యలు**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, అంబలి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో మండుటెండల్లో కలెక్టర్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు, కలెక్టరేట్ సిబ్బంది ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. చలివేంద్రం, అంబలి కేంద్రాన్ని 2015 నుంచి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరేందర్ తెలిపారు. ఈ కేంద్రాన్ని జూన్ 15 వరకు ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు సంఘం అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి రామకృష్ణ, సంఘం సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు

**గజమాలతోసన్మానించిన అనుచరులు**



**కల్వకుర్తి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి ) :**
కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఆయన అనుచరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు గజమాలతో ఘనంగా సన్మానించి, టపాసులు కాల్చి,కేకు కట్ చేసి తినిపించారు. తదుపరి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ఆనంద్ కుమార్ అనుచరులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా పనిచేస్తున్న ఆనంద్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసి అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, మాజీ మంత్రి చిత్తరంజన్ దాసు, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి.యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజ్ లు సర్వతో బలంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ అనుచరులు శ్రీను, లాలు నాయక్, శివ, ఆనంద్ అన్న యువ సైన్యం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధి నీటి ప్లాంటును ప్రారంభించిన గోపాల్ దీన్నే గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత.



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని గోపాల్ దిన్నే గ్రామంలో శుద్ధి నీటి ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శ్రీ పాటి ధామోదర్ రెడ్డి మరియు కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ సహకారంతొ కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్లు శ్రీనివాస్ రావు మరియు ప్రకాష్ రెడ్డి సర్పంచ్ దొడ్ల కవిత అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శుద్ధి జలం ఏర్పాటు చేయడానికి గల ముఖ్య కారణాలను వివరించారు. అలాగే శుద్ధి చేసిన నీటిని సేవించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మరియు బోర్ వాటర్‌లో ఉండే ఫ్లోరైడ్ కారణంగా కలిగే ఆరోగ్య సమస్యల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య , రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి మాజీ సర్పంచ్ విజయ్ కుర్మయ్య, పంచాయతీ కార్యదర్శి కరణాకర్, వార్డు సభ్యులు కురుమయ్య, నరేష్ ,విజయ్ కుమార్ రెడ్డి, చంద్రయ్య, లలితమ్మ, భాగ్యమ్మ, పద్మ మరియు సంస్థ ప్రతినిధి ముజీబ్ గారు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు మైనార్టీ నాయకుల ఘన సన్మానం

**కల్వకుర్తి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి ) :**
ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినీలు అత్యధిక మార్కుల సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రభంజనం సృష్టించిన విద్యార్థినీలను సోమవారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సోఫీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు నాజీయా మక్బుల్, ఎజాజ్ లు హాజరై అత్యధిక మార్కులు సాధించిన ఎంపీసీ ద్వితీయ సంవత్సరం టాపర్స్ హరిణి,అఖిల,పూజాబైపీసీ ద్వితీయ సంవత్సరం టాపర్స్ సమీరా,యాసీన్,రాణి సలోమి, భవ్య ఎంపీసీ ప్రథమ సంవత్సరం టాపర్స్ ప్రణవి,నసీహ, రుబీనా,బైపీసీ ప్రథమ సంవత్సరం టాపర్స్ సలేహ ,సిమా,రుమీష లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, నాణ్యమైన విద్యతో, నిరంతర సాధన ద్వారా గొప్ప స్థానాలకు చేరుకోవాలని సూచించారు.
చదువులో క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టు అని అన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యే సరైన ఆయుధం అని సూచించారు. విద్యార్థులు ఇటువంటి మంచి అలవాట్లను పెంపొందించుకుని, భవిష్యత్తులో దేశానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, అధ్యాపక బృందాన్ని వారు ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జర్నలిస్టు యూనియన్ మండల అధ్యక్షుడు జహీర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ముక్తాధర్, అఖిల్, రహీం, విద్యార్థినీల తల్లిదండ్రులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన మౌనిక



నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామానికి చెందిన బోనగళ్ళ మౌనిక ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి ఫలితాలలో సత్తా చాటింది. 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి జిల్లాలో ఫస్ట్ ర్యాంకర్ గా నిలిచింది. ఈ ఘనత సాధించిన మౌనికను కుటుంబ సభ్యులు,
గ్రామస్తులు అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**
**- మంజూరైన ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలు**





**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో)**
మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం వార్డ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్ నగర్ పాలక సంస్థ పరిధిలో ఇంకా అనేక ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే మంజూరైన ఇళ్లను ఆలస్యం చేయకుండా వెంటనే గ్రౌండింగ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన గృహ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఏఎంసీ, మునిసిపల్ ఇంజనీర్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండాకాలం వడగాలులపై అప్రమత్తంగా ఉండాలి

**- బయటకు వెళ్లేటప్పుడు తాగునీటి బాటిల్ వెంట పెట్టుకోవాలి**
**-- కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): జిల్లాలో రానున్న వారం రోజుల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వడదెబ్బ నివారణపై మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లాలో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు అవసరం లేకుండా ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు చల్లని నీరు, నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని హెచ్చరించారు. రైతులు మధ్యాహ్నం ఎండ వేళల్లో వ్యవసాయ పనులకు దూరంగా ఉండాలని సూచించిన కలెక్టర్, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎండకాల జాగ్రత్తలపై వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్, జెడ్పీ సీఈవో యాదయ్య, డిఎస్పీ బాలాజీ నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# వేసవి సెలవుల్లో కరాటే శిక్షణ - విద్యార్థులకు ఎమ్మెల్యే పిలుపు

**- ఉచిత సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరణ**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో)**
మహబూబ్ నగర్ నగరంలోని భగీరథ కాలనీలో ఉన్న మహబూబ్ నగర్ హైస్కూల్‌లో ఆర్కే స్పోర్ట్స్ కరాటే డూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి జూన్ 5 వరకు నిర్వహించనున్న ఉచిత కరాటే వేసవి శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమ్మర్ క్యాంప్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. సెలవులను వృథా చేయకుండా కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు కె. రవికుమార్, మహేందర్, ఎంఎన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలకు చిరస్మరణీయుడు

**- రత్నపు గంగాధర్ గౌడ్‌కు నివాళులు**
**- కుటుంబ సభ్యుల నిర్వహణలో పెద్దకర్మ కార్యక్రమం ఘనంగా**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు రత్నపు గంగాధర్ గౌడ్ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రత్నపు గంగాధర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైద్య రంగంలో గంగాధర్ గౌడ్ అందించిన సేవలు చిరస్మరణీయమని, సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని పేర్కొన్నారు.
కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు.



# కలెక్టర్ చేతుల మీదుగా జై భీమ్ అంబేద్కర్ పాట ఆవిష్కరణ.

**కలెక్టర్ ను శాలువాతో సన్మానించిన బహుజన గాయకుడు మీసాల రామన్న.**

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. డా: బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జై భీమ్ అంబేద్కర్ పాటను, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగిందని, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత, బహుజన గాయకుడు మీసాల రామన్న తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతి సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పాటను ఆవిష్కరించడం, వారిని శాలువతో ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, రచన చీర్ల నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.
34

